క్లుప్తంగా

చిన్నారులకు ఎమ్మెల్యే బూచేపల్లి ఆశీర్వాదం


అక్షతలు వేసి దీవిస్తున్న డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి

దొనకొండ: మండలంలోని చందవరం వైఎస్సార్ సీపీ కార్యకర్త తాళ్లూరి సురేష్ కుమార్తెల ఓణీల ఫంక్షన్‌కు దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి అక్షింతలు వేసి దీవించారు. ఆయన వెంట మండల మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, ఎగ్గోని కృష్ణారెడ్డి, దుగ్గెంపూడి నాగేశ్వరరావు, గుమ్మా వెంకటేశ్వర్లు, ద్వారకచెర్ల చెంచిరెడ్డి పాల్గొన్నారు.

కురిచేడు: మండలంలోని ఆవులమంద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పల్లె అఖిల్ వివాహానికి దర్శి శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి గురువారం సాయంత్రం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పార్టీ కార్యకర్తలను పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు. జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, నాయకులు గొట్టిపాటి బాలకోటయ్య, జి.లింగారెడ్డి, ప్రతాపరెడ్డి, నారు శ్రీనివాసరెడ్డి, ఊట్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


వధూవరులతో ఎమ్మెల్యే డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి

కేజీబీవీ ఆకస్మిక తనిఖీ


కిచెన్‌ను పరిశీలిస్తున్న జడ్జి దేవేందర్‌రెడ్డి

దర్శి: నగర పంచాయతీ పరిధిలోని దర్శి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి దేవేందర్‌రెడ్డి కస్తూరిబా గాంధీ గురుకుల వసతి గృహాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు వాడుతున్న బాత్‌రూమ్‌లు పరిశుభ్రతను స్వయంగా వెళ్లి పరిశీలించారు. వంట గదులు పరిశీలించి వంట చేసే ప్రాంతంలో పరిశుభ్రత, వాడుతున్న కూరగాయలు నాణ్యత, కోడిగుడ్లు, బియ్యం నాణ్యత, డార్మెంటరీ, క్లాస్‌రూమ్‌లు పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి విద్యార్థుల పట్ల నడుచుకోవాల్సిన తీరుపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యకు పేదరికం అడ్డుకాకూడదని, ప్రతి నివాసంలో ఆడపిల్లలు కూడా విద్యను అభ్యసించాలనే ముఖ్య ఉద్దేశంతో కేజీబీవీ పాఠశాలలు స్థాపించారన్నారు. అందరూ చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. దాతలు అందజేసిన ప్లేట్లు, గ్లాసులు, ఇన్వర్టర్, బాక్సులు న్యాయమూర్తి చేతుల మీదుగా విద్యార్థినులకు అందజేశారు. సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ అరుణ పాల్గొన్నారు.

91 మద్యం బాటిళ్లు స్వాధీనం



మద్యం బాటిళ్లు చూపుతున్న ఎస్సై శ్రీకాంత్

కురిచేడు: మద్యం అక్రమంగా నిల్వ ఉంచారనే సమాచారంతో పాత పోలీసుస్టేషన్ వద్ద రెండు షాపుల్లో 91 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మద్యం విక్రయాలు, మాంసం విక్రయాలు నిషేధం అన్న విషయం తెలిసింది. అయితే స్థానిక వినుకొండ రోడ్డులోని పాత పోలీసుస్టేషను సమీపంలోని ప్రభుత్వ మద్యం దుకాణం పరిసరాలల్లోని హోటళ్లు, షాపుల్లో తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించగా 40 క్వార్టర్ బాటిళ్లు, 51 బీరు సీసాలు లభించినట్లు ఎస్సై తెలిపారు. మద్యం బాటిళ్లను, షాపుల యజమానులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

వృద్ధాశ్రమానికి వితరణ


దాతలు ఇచ్చిన సరుకులతో వృద్ధులు

కురిచేడు: మండలంలోని పడమరవీరాయపాలెం కరుణా వృద్ధాశ్రమంలోని వృద్ధుల పోషణ కోసం దర్శికి చెందిన దాతలు గురువారం బియ్యం, నిత్యావసరాలు అందజేశారు. దారెడ్డి తిరుపతమ్మ, కర్ణ రమాదేవి, భూదేవి, వేమిరెడ్డి కల్పనరెడ్డిలు కాశీ క్షేత్రం వెళ్లి వచ్చిన సందర్భంగా, శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని వృద్ధులకు 50 కిలోల బియ్యం, రూ.3500 విలువైన నిత్యావసరాలు అందజేసినట్లు ఆశ్రమ నిర్వాహకుడు మోతుకూరి కాశయ్య తెలిపారు.


దర్శి: చిన్నారులతో డీఎస్పీ లక్ష్మీనారాయణ


వై.పాలెంలో జెండా ఆవిష్కరణ అనంతరం ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, ఇతర నాయకులు



త్రిపురాంతకం: తహసీల్దార్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన తహసీల్దార్, ఇతర అధికారులు


పెద్దదోర్నాల మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న ఎంపీపీ పద్మజ

మా తుఝే సలాం!


దర్శి: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి దేవేందర్‌రెడ్డి

● వాడవాడలా స్వాతంత్య్ర దిన వేడుకలు


కురిచేడులో విద్యార్థుల విన్యాసం


పుల్లలచెరువు: తహసీల్దార్ కార్యాలయం వద్ద..


ముండ్లమూరు: తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగుర వేస్తున్న అధికారులు

దర్శి: నియోజకవర్గంలో స్వాతంత్ర్య దిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, ప్రైవేట్ సంస్థల్లో జెండా వందనం చేశారు. దర్శి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. తెల్లవారి పాలనను పారద్రోలి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు జాతీయ నాయకులు చేసిన పోరాటాలు మరువలేనివని కొనియాడారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్, కౌన్సిలర్‌లు మేడం మోహన్‌రెడ్డి, ఆవుల జ్యోతి శివారెడ్డి, మాజీ ఎంపీపీలు ఇత్తడి దేవదానం, గోళ్లపాటి మోషే, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ మాజీ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు చంద్రగిరి గురవారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్‌లు షేక్ షకీలా అమీన్‌బాషా, మాజీ సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, మాజీ సాగర్ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ సద్ది పుల్లారెడ్డి, వ్యవసాయ విభాగం నాయకులు ఉడుముల వెంకటరెడ్డి, నాయకులు అన్నవరపు రవి, కొడవటి జాన్, సుశీలా ప్రతాప్, అలవల అంజిరెడ్డి, నరశింహారెడ్డి, రామ్మోహన్ పాల్గొన్నారు.

జూనియర్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో..

స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కాపురం సబ్ జడ్జి, ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి బి.దేవేందర్‌రెడ్డి జాతీయ జండా ఎగురవేశారు. ముందుగా గాంధీ, న్యాయదేవతల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశప్రజలు అందరికీ సమాన న్యాయంతో అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని అనుసరించాలని సూచించారు. బార్ ప్రెసిడెంట్ మల్లెల పట్టాభిరామిరెడ్డి, సెకెండ్ క్లాస్ మెజిస్ట్రేట్ బొటుకు గంగాధర్, సూపరింటెండెంట్‌లు పి.నారాయణ, యూడీసీ పుండరీ కాంక్షయ్య పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గోళ్లపాటి సుధారాణి జాతీయ జెండా ఎగురవేశారు. అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ జాతీయ జండా ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. సీఐ కార్యాలయంలో, స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంబంధిత అధికారులు జాతీయ జెండాలు ఎగుర వేశారు. జాతీయ గీతాలు ఆలపించారు.

తాళ్లూరు మండలంలో..

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు జాతీయ జెండా ఎగురవేశారు. జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, ఎంపీడీఓ యుగకీర్తి పాల్గొన్నారు. విఠలాపురం సచివాలయంలో సర్పంచ్‌లు సంఘం అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ మారం ఇంద్రసేనారెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

దొనకొండ: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గురువారం స్వాతంత్ర్య దినం సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు జాతీయ జెండాలు ఎగురవేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.రమాదేవి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, ఎంపీడీఓ వి.వసంతరావు నాయక్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎల్.సంపత్‌కుమార్, రైల్వే ఆర్‌పీఎఫ్ స్టేషన్‌లో ఏఎస్ఐ యల్లయ్య, రైల్వే పింఛనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో కోలా కృపారావు, బి.జయరాజు, కేజీబీవీలో ప్రత్యేక అధికారి మమత, జెడ్పీలో ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ దుమామణి. గౌతమీ డిగ్రీ కాలేజీలో అడ్మిన్ నాని, ప్రిన్సిపాల్ రామయోగి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి కె.సునీత జాతీయ జెండాలు ఎగుర వేసి వందనం చేశారు. జెడ్పీటీసీ మురికిపూడి సుధాకర్, కో ఆప్షన్ సభ్యుడు షేక్ గఫార్, ఎంపీటీసీ గుంటు అమ్మాజీ అజయ్, మాజీ జెడ్పీటీసీ పులిమి రమణా యాదవ్, మండల విద్యాధికారి ఎస్.సాంబశివరావు, వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీనారాయణ, ఏపీఎం జి.వెంకటేశ్వర్లు, ఏపీఓ టి.దేవయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, విద్యార్థులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు, వ్యాస రచన, క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ దుమామణి, జెడ్పీలో ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు, గౌతమీ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రామయోగి, అడ్మిన్ నాని చేతుల మీద విద్యార్థులకు బహుమతులు అందజేశారు. లెప్రసీ ప్రోగ్రాంలో సేవలు అందించిన కలివెలపల్లి, వెంకటాపురం గ్రామాలకు చెందిన ఆశా కార్యకర్తలు కుమారి, సరస్వతిని వైద్యాధికారి కె.సునీత ఘనంగా సన్మానించారు.

కురిచేడు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గురువారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఆయా కార్యాలయాల్లో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు పతాకావిష్కరణ చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. స్థానిక గురుకుల పాఠశాలలో జాతీయ పతాకాన్ని విద్యార్థులు పైకి చూపుతూ విన్యాసం చేశారు. ఆ విన్యాసం చూపరులను ఆకట్టుకుంది.

పెద్దదోర్నాల: స్వాతంత్ర్య సమర వీరుల పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని పెద్దదోర్నాల మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యదర్శి మోహనరావు, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు గంటా రమణారెడ్డి, లాలూనాయక్, అంబటి వీరారెడ్డి, జడి లక్ష్మయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సాలమ్మ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుమ్మా పద్మజ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సావిత్రి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ చైర్మన్ ఖాదర్‌వలి, అటవీశాఖ కార్యాలయంలో రేంజి అధికారి విశ్వేశ్వరరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై అంకమరావు, కెనరా బ్యాంకులో మేనేజర్ పి.మురళీకృష్ణ పాల్గొన్నారు విద్యార్థులకు 24 వేల రూపాయల పురస్కారాలు ఆయన అందజేశారు. బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్, మండల కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌ఖాన్, ఎంఈఓ మస్తాన్‌నాయక్, గాలెయ్య యాదవ్ పాల్గొన్నారు. మండల పరిధిలోని పెద్దబొమ్మలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఝాన్సీ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 2024 పదో తరగతి పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించిన ముగ్గురు విద్యార్థులకు అన్నపురెడ్డి వీరారెడ్డి 10 వేల రూపాయల నగదు బహుమతులు అందజేశారు.

త్రిపురాంతకం: స్వాతంత్ర్య దినోత్సవం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి ఎంపీపీ రిబకమ్మ, ఎంపీడీఓ వరప్రసాద్, ఈఓఆర్‌డీ మురళీమోహన్, పోలీస్‌స్టేషన్, సర్కిల్ ఆఫీస్ వద్ద సీఐ సుబ్బారావు, ఎస్ఐ సాంబశివయ్య, ఎంఆర్‌సీలో ఎంఈఓలు కె.తులసి మల్లికార్జుననాయక్, టి.రాజశేఖరరెడ్డి, గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ పొన్న వెంకటలక్ష్మి, వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద కె.నీరజ పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, జెడ్పీ హైస్కూల్స్, ఏపీఆర్ స్కూల్ గణపవరం, ఏపీఎస్ డబ్ల్యూఆర్ స్కూల్, కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేటు పాఠశాలల వద్ద స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థులకు ఆటలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

పుల్లలచెరువు: ఎందరో వీరుల త్యాగ ఫలంతో దేశానికి ఆంగ్లేయుల పాలన నుంచి విముక్తి లభించిందని తహసీల్దార్ నజీర్ అహ్మద్ అన్నారు. గురువారం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ వెంకటయ్య జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నజీర్ అహ్మద్ జెండాను ఎగురవేయగా రెవెన్యూ సిబ్బందితో పాటు వీఆర్వోలు పాల్గొన్నారు. విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ కిషోర్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో శామ్యూల్‌జాన్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జెండా ఎగురవేశారు. ఎంపీడీవో మరియదాసు, నాయకులు పి.ప్రసాద్, కె.కోటయ్య, నారాయణరెడ్డి, రెంటపల్లి సుబ్బారెడ్డి, హనుమంతరావు, భాస్కరరావు, ఆర్మీ బుజ్జి, ఎంపీటీసీ రాములు, ఎంఈవో–2 ఇందిర, కేజీబీవీ ప్రిన్సిపాల్ లిల్లీప్రకాశ్‌వాణి పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: స్వాతంత్ర్య దినోత్సవం గురువారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలపై మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ఎస్.విజయభాస్కర్, మండల పరిషత్, విద్యావనరుల కార్యాలయాల్లో ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, కేజీబీవీ కళాశాలలో ప్రిన్సిపాల్ తిరుమలదేవి, శాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకురాలు కె.ఝాన్సీ, ఏరియా వైద్యశాలలో సూపరింటెండెంట్ డాక్టర్ యదిద్యా, ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల ఎంపికైన విద్యా కమిటీ చైర్మన్లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రెయిన్‌బో, నలంద, కృష్ణవేణి పాఠశాలల్లో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా పంచాయతీ కార్యాలయాల్లో ఏకుల ముసలారెడ్డి జయమ్మ, ఆర్.అరుణాబాయి, డి.సుబ్బారెడ్డి, కె.వెంకటేశ్వరరెడ్డి, పబ్బిశెట్టి మంజుల శ్రీనివాస్, వాడాల పద్మ వీరయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

పెద్దారవీడు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, రెవెన్యూ, మండల పరిషత్, సచివాలయాలు, గ్రంథాలయం, విద్యుత్, విద్య, వెలుగు, తదితర కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం మండల స్థాయి అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుతులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు. దేవరాజుగట్టు సమీపంలోని ఎస్ఎస్ కళాశాలలో కరస్పాండెంట్ నాదేళ్ల చంద్రమౌళి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, తహసీల్దార్ శైలేందర్‌కుమార్, ఎంపీడీఓ రాజ్‌కుమార్, ఎంఈఓ పి.శ్రీనివాసులురెడ్డి, ఏఈ రమేష్, గ్రంథపాలకుడు ఏర్వ వెంకటేశ్వరరెడ్డి, ఏపీఎం శ్రీనివాసులు, సర్పంచులు, ఎంపీటీసీలు, హెచ్‌ఎంలు, వీఆర్వోలు, పీఎస్‌లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం

మండలంలో తోకపల్లికి చెందిన మాజీ సర్పంచ్ నరాల శ్రీనివాసులు దాదాపు రూ.30 వేల విలువైన కుర్చీలు, మంచినీటి ఫ్రిజ్ ఎంఈఓ పి.శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం కుందురు వెంకటేశ్వరెడ్డికి అందజేశారు. హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ట్యూషన్ కోసం తన జీతం నుంచి నెలకు రూ.5 వేలు ఇస్తానని ప్రకటించారు. కంభంపాడు గ్రామానికి చెందిన దొడ్డా నారాయణరెడ్డి రూ.1.60 లక్షల నగదును మండల ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కోసం హెచ్‌ఎం మందగిరి క్లైమెంట్‌కు అందజేశారు.

ముండ్లమూరు: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం, హైస్కూల్ ఆవరణలో జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు జాతీయ జెండా ఎగురవేశారు. మండలంలోని సచివాలయాలు, ప్రభుత్వ కార్యాయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి మహనీయుల త్యాగాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన దామా వెంకట పూర్ణిమకు వేముల హైస్కూల్లో సర్పంచ్ గజ్జల ఆదెమ్మ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ ఆర్.జనార్దన్, ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు, ఎంఈఓ సుబ్బారావు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు, కేజీబీవీ ప్రిన్సిపాల్ ఆవుల సునీత, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


తాళ్లూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద..


పెద్దదోర్నాల: కార్మికులకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న నాయకులు


త్రిపురాంతకం: పోలీస్ సర్కిల్ కార్యాలయం వద్ద..


తాళ్లూరు: విఠలాపురంలో చిన్నారులకు మిఠాయిలు పంచి పెడుతున్న ఇంద్రసేనారెడ్డి


పెద్దారవీడు: తోకపల్లి పాఠశాలకు కుర్చీలు, ఫ్రిజ్ అందజేస్తున్న దాతలు


దొనకొండలో జెండా ఎగుర వేస్తున్న ఎంపీపీ ఉష


ముండ్లమూరు: వేముల హైస్కూల్లో మొదటి స్థానం సాధించిన విద్యార్థినిని సన్మానిస్తున్న హెచ్‌ఎం, సర్పంచ్


దొనకొండలో ఆశ కార్యకర్తలకు జ్ఞాపికలు అందజేస్తున్న వైద్యాధికారి


పెద్దారవీడు: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య

ప్రతిభకు గుర్తింపు


మంత్రి నుంచి సేవా పురస్కారం అందుకుంటున్న ప్రిన్సిపాల్ మధురవాణి


మంత్రి బాలవీరాంజనేయ స్వామి చేతులమీదుగా ప్రశంసపత్రం అందుకుంటున్న సుబ్బారెడ్డి


ప్రశంసపత్రం అందుకుంటున్న మరియదాసు

కురిచేడు: స్థానిక హౌసింగ్ కార్యాలయంలో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న మరియదాసు సేవలను మెచ్చి ప్రశంస పత్రం అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఆవరణలో హౌసింగ్ అధికారుల చేతుల మీదుగా మెమెంటో, ప్రశంసపత్రాన్ని మరియదాసు అందుకున్నారు. మరియదాసును ఏఈ మనోహర్, సిబ్బంది అభినందించారు.

ఉత్తమ సేవలందించినందుకు డీపీఎంఓ ఎన్‌వీ సుబ్బారెడ్డికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి చేతులమీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు. ఒంగోలు పరేడ్ గ్రౌండ్‌లో గురువారం ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవంలో ప్రశంసపత్రం అందజేశారు. గత సంవత్సరం కొత్తగా 73 కుష్టు వ్యాధి కేసులను గుర్తించి చికిత్స అందించినందుకు ప్రశంసపత్రం అందజేశారు.

త్రిపురాంతకం: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దూపాడు ఏపీఎస్ఆర్‌డబ్ల్యూ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మధురవాణి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయస్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు. త్రిపురాంతకం పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది శివారెడ్డి, ప్రసాద్, వెలుగు సీసీ కాశయ్యలు ఉత్తమ సేవలకు ప్రశంస పత్రాలను జిల్లా అధికారుల నుంచి అందుకున్నారు.

శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు

● దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ


శంకరాపురం వాసులతో మాట్లాడుతున్న డీఎస్పీ లక్ష్మీనారాయణ

ముండ్లమూరు: గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. మండలంలోని శంకరాపురం గ్రామాన్ని ఆయన గురువారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు పాత గొడవలను దృష్టిలో పెట్టుకొని దాడులకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ప్రతి ఒక్కరు ప్రశాంతంగా జీవనం సాగించేందుకు అలవాటు చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు ఉన్నారు.